# ఎస్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ కార్యాలయము, విజయవాడ.

పత్రికా ప్రకటన                తేదీ.26-08-2024

**ప్రజలకు క్షేత్రస్థాయిలో సైబర్ నేరాలపై అవగాహన కల్పించే దిశగా, సైబర్ సిటిజన్ యాప్ పై అవగాహన అనే వినూత్న కార్యక్రమాన్ని విజయవాడ ఎ ప్లస్ కన్వెన్షన్ హాల్ నందు నిర్వహించిన ఎస్.టి.ఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ శ్రీ ఎస్. వి. రాజశేఖర బాబు ఐ.పి.ఎస్., గారు.**

సమాజంలో వివిధ రకాల సైబర్ నేరాలు జరుతున్న క్రమంలో , నేరాలు అరికట్ట డానికి తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తల పై ప్రజలను చైతన్యవంతం చేయడానికి దేశం లో ఎక్కడ లేని విధంగా 200 మంది సైబర్ కమాండోలను, 2000మంది సైబర్ సోల్జర్స్ ను తీర్చి దిద్ది వారి ద్వారా ప్రజలను చైతన్యవంతం చేయడానికి సైబర్ సిటిజన్ యాప్ తయారుచేసి అందులో పలు రకాల మోసాలను అమర్చి అవి ఏ రకంగా జరుగుతాయి అని తెలియజేసే విధానాన్ని, ప్రజల వద్దకు తీసుకు వెళ్ళాలనే ఉద్దేశంతో ఈ యాప్ ను రూపొందించినారు. అయితే ఈ యాప్ లోని అంశాలు ప్రతి ఒక్కపౌరునికి చేరాలనే ఉద్దేశంతో ప్రతి పౌరున్ని సైబర్ సిటిజన్ గా తయారు చేయాలనే లక్ష్యం తో ముందుకు వెళుతున్నట్లు తెలియపరిచారు.

**ఈ విషయంపై పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి. రాజశేఖర బాబు ఐ.పి.యస్., గారు మాట్లాడుతూ..**

సైబర్ సిటిజన్ యాప్ కు సంబంధించి ప్రతి పట్టణం,పల్లెలోనూ , అన్నివాడల్లోనూ, పాఠశాల,కళాశాల లోను ,నివాస గృహాల సముదాయాలలో,అందరికి తెలియపరిచి సైబర్ సిటిజన్స్ గా తీర్చి దిద్దాలని వారిని వివిధ మోసాల నుంచి తమను తాము రక్షించుకునేలా తయారు చేయాలని కోరినారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఒక వినూత్న రీతిలో 16 రకాల నేరాలపై అవగాహన గురించి ఈ యాప్ నందు పొందుపరిచి, వాటిపై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా రేపటి నుంచి క్షేత్రస్థాయిలో ప్రతి ఇంటికి చేరాలని, రానున్న మూడు నెలల కాలంలో సుమారు 2 లక్షల మందికి అవగాహన కల్పించడమే తమ లక్ష్యమని దానికి అనుగుణంగా మనం అందరం కృషి చేయాలని, సోషల్ మీడియా,ఇతర మాధ్యమాలను కూడా ఉపయోగించుకొని మన కుటుంబ సభ్యులు మరియు బంధుమిత్రులను ముందుగా సైబర్ సిటిజన్స్ గా తీర్చి దిద్ది వారి ద్వారా మరికొందరిని ఈ అవగాహన కార్యక్రమం ద్వారా సైబర్ సిటిజన్స్ గా తీర్చి దిద్దాలని కోరారు.

వివిధ రకాల సైబర్ నేరాల గురించి, సైబర్ సిటిజన్ మొబైల్ యాప్, 1930 కాల్ సెంటర్, నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ (NCRP), ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ (I 4c) లపై త్వరలోనే సైబర్ సిటిజన్స్ కు అవగాహన కల్పించేలా ఇంకో వినూత్న అవగాహనా సదస్సును ఏర్పాటు చేస్తామని చెప్పినారు. అలాగే ఈ కార్యక్రమంలో ఫేక్ షేర్ మార్కెటింగ్ ట్రేడింగ్ యాప్ , లోన్ యాప్ , హనీ ట్రాప్, ఆధార్ యనేబుల్డ్ పేమెంట్ సిస్టం, ఆన్లైన్ షాపింగ్, డిజిటల్ అరెస్ట్, జాబ్ ఫ్రాడ్, సెక్స్ టార్షన్ మోసాల గురించి సైబర్ సిటిజెన్ యాప్ ద్వారా ఈ కార్యక్రమానికి హాజరైన వారికి చైతన్యం కలిగించినారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలలోకి విస్తృతం గా తీసుకువెళ్ళి ప్రజలు సైబర్ నేరాల భారిన పడకుండా ఉండేందుకు ప్రింట్&ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు మీవంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు . యాప్ లోని అంశాలు గురించి సైబర్ క్రైమ్ ఎ.సి.పి తెజేశ్వరరావు గారు వివరించినారు.

కార్యక్రమం అనంతరం సైబర్ సేఫ్టీ, రోడ్ సేఫ్టీ మరియు ఉమెన్ సేఫ్టీ కి సంబంధించిన వీడియో పోటీల్లోని విజేతలకు బహుమతులను ప్రధానం చేసినారు. అనంతరం పోలీస్ కమీషనర్ గారు ఈ కార్యక్రమము ను విజయవంతం చేయడానికి కృషి చేసిన డి.సి.పి.,గౌతమిశాలి ఐ.పి.యస్ , సైబర్ క్రైమ్ ఏ.సి.పి. తేజేశ్వరరావు,ఇన్స్పెక్టర్లు గుణరామ్, పి.శ్రీను లను అభినంధించారు.

ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ గారి తోపాటు, డి.సి.పి.లు గౌతమిశాలి ఐ.పి.ఎస్., ఏ.బి.టి. ఉదయరాణి ఐ.పి.ఎస్., టి.హరికృష్ణ, చక్రవర్తి ,మహేశ్వరరాజు,సైబర్ క్రైమ్ ఏ.సి.పి. తేజేశ్వరరావు ఇన్స్పెక్టర్లు గుణరామ్, పి.శ్రీను, వాసిరెడ్డి శ్రీనివాస్ ,సబ్ ఇన్స్పెక్టర్లు మూర్తి ,రంభ ,ధర్మరాజు, దుర్గామహేశ్వరరావు, ఇతర అధికారులు మరియు 200 మంది సైబర్ కమాండోలు, 2000 సైబర్ సోల్జర్స్ పాల్గొన్నారు.